# పొట్టేళ్ల పొగరు!

ఇవి ఇజ్రాయెల్ పొట్టేళ్లు. మేత కోసం జిన్ పర్వత ప్రాంతాలపైకి చేరాయి. ఎడారిలో మేత దొరకితే వాటికి ఎక్కడ లేని సంతోషం. ఆ మేత కోసం ఇంకో పొట్టేలు వస్తే మాత్రం పట్టరాని కోపం. జెన్ శిఖరాగ్రంపై తలపడుతున్న రెండు పొట్టేళ్ల పోరును కెమెరాలో బంధించాడు అమిత్ ఇజేల్. ఈ రెంటిలో ఏది గెలిచిందో కానీ, అంతర్జాతీయ నేచర్ ఫొటోఅవార్డ్స్ 2024 పోటీల్లో 'ప్రకృతిలో జంతు ప్రవర్తన' కేటగిరిలో ఈ ఫొటో బంగారు బహుమతి గెలిచింది! రాజు యుద్ధం చేస్తుంటే రాజ్యంలో ఉండే పొట్టేళ్లు మాత్రం ఊరికే ఉంటాయా!

